'పద్మ' పురస్కారాలకు దరఖాస్తులు

మేడ్చల్ కలెక్టరేట్, మే 31: గణతంత్ర దినోత్సవం-2025 సందర్భంగా సామాజిక, సేవ, సాహిత్య క్రీడా రంగాల్లో విశిష్ట సేవలందించిన అభ్యర్థుల నుంచి పద్మ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి వీణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన అభ్యర్థులు WWW.PADMAAWARDS.GOV.INలో నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకున్న ఫారం, 5 జతల అవసరమైన ధ్రువపత్రాలను ఈనెల 3వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.దరఖాస్తుకు అర్హత ఉన్నవారు తాము చేసిన కార్యక్రమాల గురించి 800 పదాలకు మించకుండా రాసిన పత్రాన్ని జతచేయాలని, వివరాలకు 7660919518 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

తెలంగాణ అవిర్భావ వేడుకలను విజయవంతం చేద్దాం..

కేపీహెచ్‌బీ కాలనీ/మియాపూర్/దుండిగల్, మే 31 : తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నేతలు, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తెలిపారు. శనివారం సాయంత్రం నగరంలోని గన్‌పార్క్ అమరవీరుల స్థూపం నుంచి అమరజ్యోతి వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆదివారం ఉదయం కూకట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు ఉంటాయని.. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయిస్తాం..

• ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఈసీఐఎల్ ఎంప్లాయీస్ హౌజ్ కన్‌స్ట్రక్షన్ సొసైటీ ప్రతినిధులు

చర్లపల్లి, మే 31: ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపట్టనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని ఈసీఐఎల్ ఎంప్లాయీస్ హౌజ్‌కన్‌స్ట్రక్షన్ సొసైటీ ప్రతినిధులు పలు సమస్యలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు నిధులు కేటాయిస్తామని, ఈసీఐఎల్ ఎంప్లాయీస్ హౌజ్ కన్‌స్ట్రక్షన్‌లోని సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ఈసీఐఎల్ ఎంప్లాయీస్ హౌజ్ కన్‌స్ట్రక్షన్ అధ్యక్ష, కార్యదర్శులు బాలగంగాధర్ తిలక్, సోమయ్యచారి, ఉపాధ్యక్షుడు నాగయ్య, సంయుక్త కార్యదర్శి బసవేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం..

కార్పొరేట్ స్కూల్స్, కాలజీలలో అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్చరించారు. కుషాయిగూడ ఈసీఐఎల్ చౌరస్తాలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో అధికంగా ఫీజులు వసూలు చేస్తుండడంతో పాఠశాల యాజమాన్యంపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం ఎమ్మెల్యే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాలకు నేరుగా వెళ్లి ప్రిన్సిపాల్‌తో మాట్లాడి అధిక ఫీజులను వసూలు చేయవద్దని సూచించారు.ఈ సందర్భంగా ఆయన కార్పొరేట్ కాలేజీలు, పాఠశాలల ఫీజుల నియంత్రించేందుకు కలెక్టర్, డీఈఓ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీసీఎస్ ప్రతినిధి నేమూరి మహేశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మహేశ్‌గౌడ్, నవీన్‌గౌడ్, నాగేశ్వర్‌రావు, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జంపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాప్రాలో..

కాప్రా: కాప్రా డివిజన్ పెద్ద కందిగూడకు చెందిన జే.నర్సింగరావు అనారోగ్యంతో నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు సహకారంతో అత్యవసర చికిత్సల కోసం సీఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ. 2.10 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైంది. ఆ ఎల్ఓసీ పత్రాన్ని ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందమల పరమేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం వారి కుటుంబసభ్యులకు అందజేశారు.

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి కుటుంబసభ్యులు

యువత రక్తదానానికి ముందుకు రావాలి

రక్తదానం చేస్తున్న విద్యార్థిని

మేడ్చల్, మే 31: రక్తదానం ప్రాణదానంతో సమానమని సీఎంఆర్ విద్యా సంస్థల చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలో ఉన్న వారి ప్రాణాలను రక్తదానం కాపాడుతుందన్నారు. తలసీమియా బాధితులకు ఉపయోగపడుతుందన్నారు. ఆరోగ్యంగా ఉండే యువత రక్తదానానికి ముందుకు రావాలని ఆయన కోరారు. శిబిరంలో వంద మంది వరకు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ సీఈవో అభినవ్ రెడ్డి, డీన్ వెంకటరమణ, డైరెక్టర్ ఆలీ బేగ్, ఏవో సురేశ్, డాక్టర్ అనిల్, పీవో దుర్గాప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

పట్టుబడిన నంబర్ ప్లేట్ లేని వాహనాలు

ట్రాఫిక్ పోలీసుల తనిఖీలో పట్టుబడిన నంబర్‌ప్లేట్ లేని వాహనాలు

మేడ్చల్, మే 31 : నంబర్ ప్లేటు లేకుండా సంచరిస్తున్న వాహనాలను ట్రాఫిక్ పోలీసులు రద్దు చేశారు. శుక్రవారం మేడ్చల్ పట్టణంలోని ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్ ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టగా నంబర్ ప్లేటు లేకుండా తిరుగుతున్న 3కార్లు, 17 ద్విచక్ర వాహనాలు పట్టుబడ్డాయి. ఈ సందర్భంగా హనుమాన్ గౌడ్ మాట్లాడుతూ నంబర్‌ప్లేటు లేకుండా తిరుగుతున్న వాహనాలను తాత్కాలికంగా రద్దు చేసి, వాహదారులను కౌన్సెలింగ్‌కు మదారాపూర్ ట్రాఫిక్ శిక్షణా కేంద్రానికి పంపించినట్టు తెలిపారు.

బొటానికల్ గార్డెన్‌లో వరల్డ్ హైపర్‌టెన్షన్ డే

శేరిలింగంపల్లి, మే 31: కొత్తగూడ బొటానికల్ గార్డెన్‌లో హోలిస్టిక్ హాస్పిటల్ అధ్వర్యంలో శుక్రవారం ''వరల్డ్ హైపర్‌టెన్షన్ డే'' సందర్భంగా ప్రత్యేక ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హోలిస్టిక్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వీసీ రామచంద్ర హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హోలిస్టిక్ హాస్పటల్ సీఈఓ హనుమాన్ ప్రసాద్, చీఫ్ ఆపరేషన్ అధికారి శివకుమార్, సీనియర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ నాగరాజు, బొటానికల్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

రామంతాపూర్,మే 31: విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా రాంరెడ్డినగర్ పీడర్ పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు బాలకృష్ణానగర్, కేసీఆర్ నగర్, సాయికృష్ణానగర్, శ్రీరామాకాలనీ, వెంకటసాయినగర్, శ్రీనగర్ కాలనీ, అన్నపూర్ణకాలనీ, సాబేరానగర్, కుర్మానగర్, సత్యనగర్, లక్ష్మీకాంత్‌శ్రీకాంత్ నగర్ కాలనీ, కేటీఆర్‌నగర్, భరత్‌నగర్ రోడ్డు నంబర్-10 శ్రీనగర్‌కాలనీ, కామాక్షిపురం వాసవీనగర్, రాంరెడ్డినగర్, రామంతాపూర్ ఏరియాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈబి. కిరణ్‌కుమార్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 31: కూకట్‌పల్లి హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు చేశారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా ముందస్తుగా పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హనుమంతుడి కృపతో కూకట్‌పల్లిలోని ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరినట్లు తెలిపారు. ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు.

ఆచార్య దార్ల సేవలు శ్లాఘనీయం

ఆచార్య దార్లను అభినందిస్తున్న అధ్యాపకులు

కొండాపూర్, మే 31 : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని శాఖాధ్యక్షుడిగా ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు చేసిన సేవలు ప్రసంశనీయమని ఆచార్య గోనానాయక్ అన్నారు. తెలుగు శాఖ అధ్యక్షుడిగా శుక్రవారం వెంకటేశ్వరరావు పదవీ కాలం ముగియడంతో అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధ్యాపకులు మాట్లాడుతూ... తెలుగుశాఖ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం దార్ల చేసిన సేవలను ప్రసంశించారు. శాఖాధ్యక్షులుగా తన విధులను నిర్వర్తిస్తూనే, మరొకవైపు పాఠాలు చెబుతూ.. పరిశోధన చేయిస్తూ, వ్యక్తిగంగా తను రచనా వ్యాసంగాన్ని, సాహిత్య కార్యక్రమాల్ని కొనసాగించారన్నారు. ఈ కార్యక్రమంలో మానవీయ శాస్త్రాల విభాగం పీఠాధిపతి ఆచార్య జంధ్యాల ప్రభాకరరావు, ఆచార్య విజయలక్ష్మి, ఆచార్య వంగరి త్రివేణి, డాక్టర్ బీ.తిరుపతి, డాక్టర్ బీ.భుజంగరెడ్డి, డాక్టర్ పీ.విజయ్‌కుమార్, డాక్టర్ బీ.లత, స్వాతి, దయాకర్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

రాంపల్లి శ్రీ మహంకాళి ఆలయంలో సీసీ కెమెరాల గదిని ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్ మల్లేశ్, బీఆర్ఎస్ నేత అంజయ్యగౌడ్

మేడ్చల్ కలెక్టరేట్, మే 31: కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని నాగారం మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేశ్ యాదవ్ సూచించారు. రాంపల్లి శ్రీ మహంకాళి ఆలయంలో బీఆర్ఎస్ సీనియర్ నేత గండి అంజయ్యగౌడ్ రూ. 60వేలతో సొంతంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భూమయ్య, నాగేశ్‌గౌడ్, రాములు, అశోక్‌గౌడ్, పెంటయ్యగౌడ్, నాగరాజు, రాజిరెడ్డి, భాస్కర్, యాదగిరి, శ్రీనివాస్, నర్సింహరెడ్డి, కుమార్, ఎల్లమయ్య, హోంప్రకాష్, శ్రీశైలం గౌడ్, రామకృష్ణారెడ్డి, నర్సింహాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బధిరుల విద్యాసంస్థలో అడ్మిషన్లు ప్రారంభం

నేరేడ్‌మెట్, మే 31: బధిర విద్యార్థులకు బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (వినికిడిలోపం) ఉన్నవారికి 2024-25 విద్యాసంవత్సరానికి గాను ప్రవేశానికి అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించినట్లు హెలెన్ కెల్లర్ విద్యాసంస్థల చైర్మన్ పఠాన ఉమ్మర్ ఖాన్ తెలిపారు. శుక్రవారం నేరేడ్‌మెట్ కళాశాల ఆవరణలో పత్రికా ప్రకటన ద్వారా పలు కోర్సుల వివరాలను ఆయన వెల్లడించారు. వినికిడి లోపం ఉన్నవారికి రెండేండ్ల బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సు ఉంటుందని తెలిపారు. గ్రాడ్యుయేషన్, పీజీ విద్యార్థులకు ఎస్సీ,ఎస్టీ వారికి 50 శాతం, ఓబీసీ విద్యార్థులకు 40శాతం ఫీజులో తగ్గించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న బధిర విద్యార్థులు ఈనెల 7లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాల కోసం నేరేడ్‌మెట్ శ్రీకాలనీలోని హెలెన్ కెల్లర్ పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

ఆర్టీసీ ఉద్యోగుల పదవీ విరమణ

కూకట్‌పల్లి డిపోకు చెందిన పలువురు ఆర్టీసీ ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. శుక్రవారం డిపో ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డీఎం ఇసాక్ ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులను సహోద్యోగులు ఘనంగా సత్కరించారు. శేష జీవితంలో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు, మల్లారెడ్డి, ఐలయ్య, మురళీ కృష్ణ, రాజ్‌కుమార్, శ్రీనివాస్, వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు. – బాలానగర్, మే 31

పదవీ విరమణ పొందిన సిబ్బందికి సన్మానం

కొండాపూర్, మే 31 : కొండాపూర్‌లోని 8వ పోలీస్ బెటాలియన్‌లో సేవలందించి పదవీ విరమణ పొందిన సిబ్బందిని బెటాలియన్ కమాండెంట్ సన్నీ ఘనంగా సన్మానించారు. బెటాలియన్‌లో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందుతున్న ఆర్ఎస్ఐ మోహన్ రామ్, జూనియర్ అసిస్టెంట్లు కే.ప్రభాకర్, జే.సత్యనారాయణను శుక్రవారం సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ బీవీ రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్లు రాంబాబు, నాగభూషణం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మృతిచెందిన గుర్తు తెలియని వ్యక్తి

మేడ్చల్, మే 31: శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. మండల పరిధిలోని మజీద్‌పూర్‌లో రాజీవ్ రహదారి పక్కన ప్రజయ్ హోమ్స్ మెయిన్ గేట్ పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. సుమారు 50 ఏండ్ల వయసు ఉండి, నీలం రంగు చొక్కా, బూడిద రంగు ప్యాంటు ధరించాడు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ 9490617142 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సీఐ శ్రీనాథ్ కోరారు.

రోడ్డు ప్రమాద బాధితులకు పరామర్శ

నరేశ్‌ను పరామర్శిస్తున్న సీపీఐ, ఏఐఎఫ్‌టీయూ నాయకులు

జవహర్‌నగర్, మే 31: రోడ్డు ప్రమాదంలో గాయపడిన మున్సిపల్ కార్మికులు రవి, నరేశ్‌లు ధైర్యంగా ఉండాలని,వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ, ఏఐఎఫ్‌టీయూ నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రమాదానికి గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మున్సిపల్ కార్మికులను గురువారం ఏఐఎఫ్‌టీయూ నాయకుడు శివబాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ పరామర్శించి మనోధైర్యం చెప్పారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

అల్లాపూర్, మే 31: మోతీనగర్‌లోని శారదా శృంగేరి శంకరమంఠం 25వ వార్షికోత్సం సందర్భంగా రేపు ఆదివారం మహిళలకు ఉచిత వైద్యం శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు సేవాభారతి ట్రస్ట్ సభ్యులు బైరెడ్డి తెలిపారు. జేజే హాస్పిటల్, సేవాభారతి ట్రస్ట్, సాయి ప్రసాద్ సేవా ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత వైద్యం శిబిరంలో స్త్రీలకు సంబంధించిన ఆరోగ్య విషయాలపై సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ జయంతిరెడ్డి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి.. మందులు పంపిణీ చేయనున్నారని తెలిపారు.

పొగాకు వాడకం ఆరోగ్యానికి హానికరం

శామీర్‌పేట పీహెచ్‌సీలో ప్రతిజ్ఞ చేస్తున్న డాక్టర్లు, సిబ్బంది

మేడ్చల్, మే 31 : శామీర్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం పొగాకు వ్యతిరేక దినం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి పొగాకు వాడకానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ధూమపానం ఆరోగ్యానికి హానికరం అన్నారు. క్యాన్సర్ బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్ బాబు, రాకేశ్ సింగ్, సృజన, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో ర్యాలీని ప్రారంభిస్తున్న డాక్టర్ రఘునాథ్

ఉప్పల్‌లో..

రామంతాపూర్ : మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉప్పల్‌లో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం సందర్భంగా నిర్వహించిన ర్యాలీని డాక్టర్ రఘునాథ్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ముప్పుగా పరిణమించిన పొగాకును ప్రతి ఒక్కరూ నిషేధించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి నారాయణరావు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సరస్వతి,కౌషిక్, ఉప్పల్ వైద్యాధికారి సౌందర్యలత, సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు అనర్థాలపై అవగాహన కల్పించాలి

శేరిలింగంపల్లి, మే 31: పొగాకు ఉత్పత్తులతో కలిగే అనార్థాలపై యువతకు అవగాహన కల్పించాలని మాదాపూర్ జోన్ అడిషనల్ డీసీపీ జయరాం తెలిపారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు ఉత్పత్తుల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని రూపొందించిన కరపత్రాన్ని శుక్రవారం ఏడీసీపీ జయరాం ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వాణి సాంబశివరావు, జనార్దన్, నాలం శ్రీను, ధర్మసాగర్, జీవీ రావు, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను తవ్వారు.. పూడ్చడం మరిచారు..

తవ్వి పూడ్చకుండా వదిలేసిన భోగారం-లాలాన్‌గూడ రోడ్డు

కీసరదాయరలో రోడ్డును తవ్వి పూడ్చకుండా వదిలేసిన దృశ్యం

కీసర, మే 31: ఇష్టానుసారంగా రోడ్లను తవ్వి వదిలేయడంతో ప్రజలు నానా తిప్పలు పడాల్సి వస్తుంది. మండలంలోని పలు గ్రామాల్లో తాగునీరు, డ్రైనేజీ పైప్‌లైన్ల కోసం ఆఘమేఘాల మీద రోడ్లను తవ్వారు కానీ వాటిని పూడ్చడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మండలంలోని కరీంగూడ-భోగారం రోడ్డు నుంచి లాలాన్‌గూడ వరకు వెళ్లే రోడ్డులో మిషన్ భగీరథ అధికారులు పైప్‌లైన్లకు రోడ్డు మధ్యలో గుంతలు తవ్వి వదిలేశారు. అక్కడ రోడ్డును పూడ్చకుండా వదిలేశారు. కీసర నుంచి దాయర రోడ్డులో శ్రీ బంగారుమైసమ్మ గుడి రోడ్డు మధ్యలో రోడ్లు తవ్వారు కానీ పూడ్చలేదు. కీసరలోని అంబేద్కర్‌నగర్, శివాజీనగర్ , రెడ్డికాలనీ, స్నేహ కాలనీ, చీర్యాల్, యాద్గార్‌పల్లి, భోగారం గ్రామాల్లో సిమెంట్ రోడ్డును మధ్యలో పగుల గొట్టి వదిలేశారు. ఇలా చాలా గ్రామాల్లో రోడ్డు మధ్యలో రోడ్లను తవ్వి వాటిని పూడ్చడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తవ్విన రోడ్లను వెంటనే పూడ్చివేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్సీకి వినతులు

దుండిగల్, మే 31: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు శనివారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ, తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా నిరంతరం అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT MALKAJGIRI
O. A. No: 219 of 2022

Between :
L. Anupama and others ...Plaintiffs
AND
Kotla Naresh Reddy and others ...Defendants

To
04) Mrs. Bhukya Soni W/o. Bhukya Lamla
05) Mr. Bhukya Yungandhar S/o. Bhukya Lamla
06) Mr. Bhukya Ranjith Kumar S/o. Bhukya Lamla.
D4 to D6 are residing at : Plot No.39, South Part, Sri Sai Baba Nagar Colony, Dammaiguda, Keesara, Hyderabad-500083. ...Defendants

Please take notice that as you are evading taking notices sent by the Hon'ble Court, notice to you in this daily has been ordered by the Hon'ble Court and you are hereby directed to appear either in person or through duly instructed Advocate at **10-30 AM on 18-06-2024** in the above mentioned Court or else the matter will be determined on the basis of the available material without any further notice to you as ordered by the court.

Smt. J B. Kavitha, Advocate,
Plot No. 102, Vimala Devi Nagar,
Vishunupuri Colony, Malkajgiri,
Secunderabad. Cell: 7995017844

PUBLIC NOTICE

The Public in general is hereby informed that our Client **Racha Vijay Kumar, S/o. Late Racha Shankaraiah** entered into an **Agreement of Sale** to purchase the open **Plot bearing No. 1625, in Survey No. 159,161 to 169, admeasuring 160 Square Yards equivalent to 133.76 Square Meters situated at Weaver's Colony, Bhavana Nagar, under Kapra Municipality, Keesara Mandal, Ranga Reddy District (covered under Block No. 3)** from its absolute owner and possessor **VANAM SHANKARAIAH, S/O. LATE VANAM SOMAIAH** and paid a substantial amount as earnest money. If any person/s, financial institution/s, or anybody who has any sort of objection/s, right/s, interest/s or claim/s whatsoever in any manner, may send objection/s to the undersigned along with all the relevant documents supporting their claim within **7 days** from the date of this Publication, if our Client do not receive any claims/ objections within **7 days** then our Client will proceed to complete with the sale transaction thereby treating that there are no claims or objections from anybody else.

Sd/- **PUNNA RAVI,**
ADVOCATE & ASSOCIATES
#H.No.11-9-101, Laxmi Nagar Colony, Road No.1, Kothapet, Hyderabad-102.
Cell: 9959910949, 9030010949